నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
గురువారం 30 మార్చి 2023

విద్యుత్‌తీగలు పడి పంట దగ్ధం



నవతెలంగాణ-మోర్తాడ్

విద్యుత్‌తీగలు పడి పంట దగ్ధమైన ఘటన మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ముచ్చుకూరి గంగనర్సు రైతు పొలంలో బుధవారం చోటుచేసుకుంది. విద్యుత్ తీగలు పడటంతో మూడెకరాల మొక్కజొన్న పంటతో పాటు డ్రిప్ పరికరాలు కాలిబూడిద అయ్యాయి. విద్యుత్ వైర్లు సక్రమంగా లేకపోవడంతో 11 కేవీ వైర్లు ఊడి తన పొలంలో పడ్డట్టు రైతు వాపోయాడు. పంట కోసేందుకు సిద్ధమవ్వగా.. ఈ ఘటనతో రూ.5 లక్షల మేర నష్టం వాటిల్లిందని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు నష్టపరిహారం ఇప్పించాలని బాధిత రైతు కోరుతున్నాడు.

మున్సిపల్ సమావేశంలో 37 ఎజెండా అంశాల ఆమోదం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులలో భాగంగా బుధవారం మున్సిపల్ చైర్మెన్ తూము పద్మావతి అధ్యక్షతన మున్సిపల్ సమావేశంలో 37 ఎజెండా అంశాలను సభ్యులు ఆమోదించారు. మొత్తం ఎజెండా అంశాలు 28 కాగా, ఆదనంగా మరో 9 ఎజెండా అంశ్యలను చేర్చి ఆమోదించారు. పట్టణంలో చేయవలసిన అభివృద్ధి పనులకు 15వ ఫైనాన్స్ నుంచి రూ.55.40 లక్షల నిధులు కేటాయించారు. అలాగే పట్టణ ప్రగతి నిధులు 2 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎత్తేషాం సోహిల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

- ఇండ్లకు చేరిన హాస్టల్ విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/బోధన్



ఇంటర్ పరీక్షలు ముగియడంతో విద్యార్థుల ఆనందోత్సవం

ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారంతో ముగిసాయి. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మరో రెండు రోజులు బ్రిడ్జి కోర్స్ పరీక్షలు ఏప్రిల్ 2 వరకు కొనసాగనున్నాయి. కాగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు ముగియడం పట్ల ఇంటర్‌బోర్డు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. చివరి రోజు బుధవారం ఇంటర్ సెకండ్‌ఇయర్ విద్యార్థులకు కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు మొత్తం 15699 విద్యార్థులకు గాను 15,112 విద్యార్థులు హాజరయ్యారని డీఐఈవో రఘురాజ్ తెలిపారు. 587 మంది గైర్హాజరు అయ్యారు. డీఐఈవో పట్టణంలోని విశ్వశాంతి జూనియర్ కళాశాల, గోల్డెన్ జూబ్లీ జూనియర్ కళాశాల, ముబారక్ నగర్ లోని ఎస్సార్ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసి సమీక్షించారు.

కాగా పరీక్షలు ముగియడంతో హాస్టల్ విద్యార్థులు ఇండ్లకు చేరుకున్నారు. సొంతూర్లకు వెళ్లేందుకు బస్టాండ్‌లకు తరలివెళ్లారు. సెలవుల నేపథ్యంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని, సరదాగా ఈతకొట్టేందుకు చెరువులు, బావుల వద్దకు వెళ్లే అవకాశం ఉందని కావున తల్లిదండ్రులు పర్యవేక్షించాలని అధికారులు సూచిస్తున్నారు.



ఇండ్లకు వెళ్తున్న విద్యార్థులు



బోధన్ బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి చూస్తున్న విద్యార్థులు

పరీక్షల కాలం..



సమీక్షలో పాల్గొన్న కామారెడ్డి అధికారులు

- ఇంటర్ ఎగ్జామ్స్ పూర్తి
- పదో తరగతి పరీక్షల నిర్వహణపై కసరత్తు
- 3వ తేదీ నుంచి ఆరంభం
- ఉమ్మడి జిల్లాలో 33 వేల మంది విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



పరీక్షలు ముగియడంతో ఆర్మూర్‌లోని ఓ కేంద్రం నుంచి బయటకు వస్తున్న ఇంటర్ విద్యార్థులు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. దీంతో అధికారులు ఇప్పుడు పదో తరగతి పరీక్షల నిర్వహణపై దృష్టి సారించారు. ఇంటర్ పరీక్షలు పూర్తికావడంతో ఇంటర్ విద్యాధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఇక పదో తరగతి పరీక్షలను కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు రెండు జిల్లాల్లో అధికారులు చర్యలు ప్రారంభించారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పది పరీక్షల్లో ఉమ్మడి జిల్లా నుంచి మొత్తం 33,606 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా రెండు జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.

పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్నాయి. నిజామాబాద్ జిల్లాల్లో 138 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 21,707 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇక కామారెడ్డి జిల్లాల్లో 63 పరీక్ష కేంద్రాల్లో 11,899 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లాలో 63 సిట్టింగ్ స్క్వాడ్, 2 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. ఇక పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రశ్నాపత్రా లను సీసీ కెమెరాల ముందు ఓపెన్ చేయడం, పరీక్షలు పూర్తయిన తరువాత ఆ పేపర్లను సీసీ కెమెరాల ముందు సీల్ వేయడం చేయనున్నారు. ప్రశ్నాప్రతాల లీక్‌లు కాకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం ఉండేలా ఆ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించనున్నారు.

పరీక్షలను పక్కాగా నిర్వహించండి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

పదో తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రెండు జిల్లాల కలెక్టర్లకు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యా శాఖ సెక్రటరీ వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేనతో కలిసి పదో తరగతి పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. 10వ తరగతి పరీక్షలో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6 పేపర్లుగా కుదించామని, దీనిపై విస్తత ప్రచారం కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తప్పనిసరిగా ఏఎన్‌ఎం అందుబాటులో ఉండాలని మంత్రి పేర్కొన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్లు రవాణ, పోలీస్, రెవెన్యూ, వైద్య శాఖల అధికారులు, అప్రమత్తంగా ఉండే విధంగా వారికి సూచనలు జారీ చేయాలని అన్నారు. వేసవి కాలంలో పరీక్షలు నిర్వహిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, కామారెడ్డి కలెక్టర్ జితేష్ వీ పాటిల్ తెలిపారు.

బడ్జెట్ @ రూ.42.45 కోట్లు

- ఎల్లారెడ్డి మున్సిపల్ బడ్జెట్ ఆమోదం



బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ బడ్జెట్ సమావేశం (2023-24) చైర్మన్ కుడుముల సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం నిర్వహించగా.. రూ.42.45 కోట్లతో ఆమోదం పొందింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జాజల సురేందర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణం మున్సిపల్ కౌన్సిలర్‌ల అధికారుల సహకారంతో ఎంతో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాలకు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ జి వితేష్ పాటిల్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది అని అన్నారు. ఈ సమావేశంలో 2023-2024 ఎల్లారెడ్డి అభివృద్ధికి రూ.42 కోట్ల 45 లక్షల యాభై వేల రూపాయలు కెటయించినట్లు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో ఆడిషనల్ కలెక్టర్ వెంకటేష్ దొత్రే, వైస్ చైర్మన్ సుజాత, మున్సిపల్ కమిషనర్ జీవన్,మేనేజర్ వాసంతి, కో అప్షన్ మెంబెర్‌లు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

కార్మికలోకం కదలిరావాలి

- 4న చలో ఢిల్లీని విజయవంతం చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మున్సిపల్ నాయకులు, కార్మికులు

కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కార్పొరేట్ అనుకూల, కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికులను బానిసలు మార్చేందుకు యత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం చర్యలపై పెద్దఎత్తున ఆందోళనలకు కార్మిక లోకం కదలిరావాలని మున్సిపల్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి కె.రాజనర్సు పిలుపునిచ్చారు. ఏప్రిల 4 చలో ఢిల్లీకి పెద్దఎత్తున తరలివచ్చిన ఆందోళనలో పాల్గొవాలని కోరారు. ఎల్లారెడ్డి మున్సిపల్ కార్మికులతో కలిసి వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేయర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనిస వేతనం 26,000 కల్పించేలా చట్టం తీసుకురావాలని తదితర డిమాండ్‌లో ఢిల్లీలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున సీఐటీమయూ, అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్, మున్సిపల్ కార్మికులు చంద్రయ్య, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఎల్లారెడ్డి కార్మికులు మల్లయ్య, మహేందర్, విజేందర్, వెంకన్న, లక్ష్మణ్ సాయవ్వ ,పోశవ్వ ,విజయ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు వాహనాల బిల్లులు చెల్లించండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



వినతిపత్రం అందజేస్తున్న వాహనదారులు

కంటి వెలుగు వాహనాల బిల్లులు చెల్లించాలని వాహనదారులు కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ప్రైవేట్ వాహనాలను అద్దెకు తీసుకుందని వారికి నెల నెల చెల్లించవలసిన బిల్లులు చెల్లించకపోవడంతో, బిల్లులు చెల్లించాలంటూ బుధవారం కలెక్టర్ కార్యాలయానికి డ్రైవర్లు వచ్చి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మొత్తంలో కంటి వెలుగు కార్యక్రమం 70 కేంద్రాలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. 70 కేంద్రాలకు 70 వాహనాలు, డ్రైవర్‌లతో పాటు ఏర్పాటు చేశారు అని, వారికి ప్రతి నెల 33 వేల (వాహనం, వాహనంలోని డీజిల్, డ్రైవర్ తో కలిపి) రూపాయలు చెల్లించాలని కోరారు. అధికారులు ఆర్సి, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి వాహనాలకు సంబంధించిన పేపర్ లను తిసుకోని పని కల్పించారని అన్నారు. అయినా గత నెలలో కలెక్టర్ ను కలిస్తే ప్రతి ఒక్కరికీ 14,600 రూపాయలు చెల్లింపు చేశారు అని అన్నారు. ఫిబ్రవరి నెల చార్జీలు ఇంకా రాలేదని సకాలంలో చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో గోపి, శ్రీకాంత్, విజయ్, రవి, నవీన్ కుమార్, రహీం, నాయక్, వంశీ, దుర్గా రాజ్, సతీష్, ప్రదీప్, నవీన్, శివ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రమాదకర ప్రయాణం

- నిత్యం ఇదే తీరు.. పట్టని అధికారులు

నవతెలంగాణ-జుక్కల్



ఆటో టాప్‌పై ప్రమాదకరంగా వెళ్తున్న విద్యార్థులు

ఆటో టాప్‌పై విద్యార్థులు ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నారు. నిత్యం ఇదే విధంగా కొనసాగుతున్నా.. విద్యాశాఖ అధికారులు కాని, పోలీసులు కానీ పట్టడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జుక్కల్ మండలంలోని ఖండేబల్లూర్‌లో ఓ ప్రయివేటు పాఠశాల విద్యార్థులు ఇలా ప్రమాదకరంగా ఆటో టాప్‌పై పాఠశాల నుంచి ఇంటికి చేరుకుంటున్నారు. అసలే ఎండలు మండుతుండగా.. ఇలా టాప్ పై ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నా ఎవరూ పట్టడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాల్య వివాహం అడ్డగింత



నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం పెంటాఖుర్దు గ్రామంలో 15 సంవత్సరాల బాలికకు ఏప్రిల్ 2న బాల్య వివాహం జరపడానికి ప్రయత్నాలు జరగడంతో చైల్డ్ హెల్ప్ లైన్ కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి సమాచారం అందించారు. దాంతో తక్షణమే స్పందించిన చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు స్వప్న, సౌజన్య, బాబురావు బుధవారం గ్రామానికి చేరుకుని బాల్య వివాహం జరగకుండా బాలిక కుటుంబానికి కౌన్సెలింగ్ నిర్వహించారు. బాలికలకు 18 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేయరాదని సూచించారు. లేని ఎడల వివాహానికి ప్రోత్సాహించిన వారిపై, పాల్గొన్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట సర్పంచ్ వీరన్న పటేల్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ గంగావేణి ఉన్నారు.

లంపి స్కిన్ వ్యాధి సోకిన దూడలకు టీకాలు

నవతెలంగాణ-నవీపేట్



మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో లంపి స్కిన్ వ్యాధి సోకిన పశువులకు బుధవారం పశు వైద్యాధికారులు టీకాలను వేశారు. నాళేశ్వర్ గ్రామంలో గత ఆరు నెలల క్రితం పశువులకు లంపి స్కిన్ వ్యాధి సోకడంతో పశువుల రక్త నమూనాలను సేకరించి హైదారాబాద్ ల్యాబోరేటరికి పశువైద్యాధికారులు పంపించారు. వ్యాధి నిర్ధారణ కావడంతో దాదాపు 500 పశువులకు నివారణ టీకాలను వేసినట్టు పశు వైద్యాధికారి నరేందర్ తెలిపారు. మళ్లీ వ్యాధి లక్షణాలు ఉన్న దూడలకు రెండు రోజులపాటు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో భాగంగా టీకాలను ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ద్యాగ సరీన్ మాట్లాడుతూ వారం రోజుల నుంచి పశువులలో వ్యాధి లక్షణాలు కనిపించడంతో పశువైది వైద్యాధికారులకు సమాచారం అందించామన్నారు. గ్రామంలో ఉన్న పశువులకు ఇప్పటివరకు 80 శాతం టీకాలను వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవీపేట్ మండల పశు వైద్య అధికారులు రతన్,వెటర్నరీ అసిస్టెంట్ జోత్స్నా,సర్జన్ ఆపిస్,సబార్డినేట్ రమేష్,హుస్సేన్,గోపాలమిత్ర సహాయకులు శ్రీనివాస్,రమేష్,మన్సూర్,కరోబార్ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుకు తెగులు దిగులు



- వరి దిగుబడిపై తీవ్ర ప్రభావం
- అప్పుల పాలవుతామని ఆందోళన
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

నవతెలంగాణ-లింగంపేట్



వరి పంటకు తెగుళ్ల బెడదతో కౌలు రైతులు దిగులు చెందుతున్నారు. ఈసారి భారీ వర్షాలు కురియడంతో బోరుబావుల కింద వరి సాగు గణనీయంగా పెరిగింది. వరి నాట్లు వేసిన నుంచి మొదలుకొని పొట్ట దశలో వచ్చినప్పటి వరకు పంటను చూసి మురిసిన కౌలు రైతు.. తాజాగా పంటలకు తెగుళ్లు సోకుతుండటంతో దిగులు చెందుతున్నాడు. అప్పులు చేసి వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేస్తే.. పంటను చీడపీడలు ఆశించడంతో తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, ఇంత సాగు చేస్తే తమకు మిగిలేదీ ఏమీ ఉండటం లేదని వాపోతున్నారు.

కామారెడ్డి జిల్లాలో యాసంగిలో వరి పంట రెండు లక్షల 61 వేల 55 ఎకరాల్లో సాగైంది. బోర్ బావుల తో పాటు పోచారం, సింగీతం, కౌలస్‌నాళా నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రాంతాలతో పాటు చెరువు ఆయకట్టు ప్రాంతాల్లో వరి పంటలు సాగు అయ్యాయి. కాగా జిల్లాలో సుమారు 60 వేల పైగా కౌలు రైతులు సాగు చేస్తున్నారు. అప్పులు చేసి యాసంగిపై ఆశలు పెట్టుకొని వరి పంటల కోసం కౌలుకు తీసుకున్న రైతులు వరి పంటల సాగు వరి వేసినప్పటినుంచి పొట్ట దశలో వచ్చేసరికి వివిధ రకాల తెగుళ్లు మొగి అగ్గి తెగుళ్ల దోమపోటు వివిధ రకాల తెగులు సోకడంతో పలుమార్లు మందులు పిచికారి చేసినా ఫలితం లేకుండా పోయింది. వరి ఎదిగే దశలోనే ఎర్రగా మారడంతో కౌలు రైతులు కన్నీళ్లు పెడుతున్నారు. రైతు వద్ద ఎకరాకి పదివేల రూపాయలు చొప్పున కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తే తెగుళ్ల బారిన పడి అప్పుల పాలు అవుతున్నారు.

కామారెడ్డి జిల్లా యాసంగిలో ముఖ్యంగా ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట్ లింగంపేట్ నిజాంసాగర్ బాన్స్వాడ బీర్కూరు నసురుల్లాబాద్ రామారెడ్డి మాచారెడ్డి రాజంపేట మండలాల్లో వరి పంటను అధికంగా సాగు చేశారు. వరి పంటకు అగ్గి తెగులు ఎండు తెగుళ్ల దోమపోటు మోగి పురుగు సోకడంతో పంటలు చేతికొచ్చింతవరకు కోతకు వస్తాయా లేదని అనుమానాలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

యాసంగిలో వరి పంటకు వరుసగా తెగుళ్ల బారిన పడడంతో కౌలు రైతు దిగులు చదువుతున్నాడు. వరి పంటకు మోగి పురుగు ఒకవైపు మరోవైపు ఆకు తెగులు అగ్గి తెగుళ్ల ఎండు తెగుళ్ల దోమ పోటు తెగులు సోకడంతో కౌలు రైతులు చేసేదేమి లేక దిగులు చెందుతున్నారు. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని నాగిరెడ్డిపేట్ లింగంపేట ఎల్లారెడ్డి మండలాల్లో 9 వేల 250 మంది కౌలు రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. ఒక లక్ష 10 వేల ఎకరా వరి పంటను సాగు చేస్తున్నారు.

ఎకరాకి పదివేల రూపాయలు ముందస్తుగా బడా భూస్వాములతో ఒప్పందం కుదుర్చుకొని వరి పంటను సాగు చేస్తే కౌలు రైతుకు చివరకు అప్పులే మిగులుతున్నాయి. పంట సాగు చేయడానికి ఎకరాకు 25 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. కౌలు రైతు యాసంగి పై ఆశలు పెట్టుకొని రెండు నుంచి మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తే తెగుళ్ల బారినపడి పంట పూర్తిగా నాశనం అవుతుందన్నారు. అధికారులు సూచించిన మందులు పిచికారి చేసినా తెగుళ్ల తగ్గుముఖం పట్టడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం కౌలు రైతులను కనీసం గుర్తించడం లేదని, పంటనష్టపోయిన వివరాల ఆధారంగానైనా తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

కౌలుకు పట్టుకుంటే అప్ప

సామెల్. పర్మళ్ల



యాసంగిలో నాలుగు ఎకరాలు కౌలుకు పట్టుకున్న. అప్పు చేసి పెట్టుబడి పెట్టిన. వరి పంట సాగు చేస్తే తెగులు రావడంతో పంట పూర్తిగా నాశనమైంది. మందులు కొట్టి కొట్టి చివరకు ఆశలు వదులుకున్నా.

మందులు కొట్టిన తగ్గుతలేదు

గంగవ్వ. అయ్యపల్లి



యాసంగిలో కౌలుకు రెండు ఎకరాలు ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తామని తీసుకున్నాం. రి పంట నాటు వేసి నుంచి ఇప్పటిదాకా అగ్గి తెగులు మోగి పురుగు ఎండు తెగులు సోకాయి. 15 వేల దాకా మందులకు పెట్టినం. ఎంత మందులు కొట్టిన తగ్గుతలేదు.

వాగ్దేవి డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్



నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సేవ పతకం యూనిట్-1 ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఒక వాలెంటెర్ ఇచ్చిన ఒక యూనిట్ రక్తంతో ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని ప్రోగ్రామ్ అధికారి కె రవీంద్రరావు తెలియజేశారు. శిబిరంలో శేకరించిన మొత్తం 50 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి అందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ కె సుజన్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ పి వెంకట్ రెడ్డి అధ్యాపకులు దత్తు, వేణుగోపాల్ ఎన్ ఎస్ ఎస్ వాలెంటర్లు పాల్గొన్నారు.

శాంతి సమరాస్యాలతో పండుగలను నిర్వహించుకోవాలి

డిచ్‌పల్లి సిఐ మోహన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఏపండగ అయినా కుల మతాలకు అతీతంగా శాంతి సామరాస్యలతో నిర్వహించుకుని అందరికీ ఆదర్శవంతులుగా ఉండాలని డిచ్ పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మోహన్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మోహన్ మాట్లాడుతూ.. ఒకరి పండగలను ఇంకొక్కరు గౌరవించుకుంటూ ప్రశాంతమైన వాతావరణంలో అందరూ కలిసి నిర్వహించుకోవాలన్నారు. చట్టాలను తమ చేతుల్లో తీసుకోవద్దని ఏదైనా జరిగితే వెంటనే తెలపాలని సూచించారు. ఆదేశాలను ఎవరైనా ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి నరేష్, పోలీస్ సిబ్బంది, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్త్రీనిధిపై సమావేశం



నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల మండల సమాఖ్య లో 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను స్త్రీనిధి సంఘాల సాధారణ సమావేశం నిర్వహించారు. ఇందులో ఆదాయ, వ్యయాలు, రుణాలకు సంబంధించి చర్చ జరిగింది. వంద శాతం రుణాలు రికవరీ కావడంతో మహిళ సంఘాల సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం శ్యామ్,డిఎంజీ మధు,ఎస్.ఎన్. మేనేజర్ సరస్వతి, సీసీలు సంతోష్, నవీన్, సుప్రియ, అన్ని గ్రామసంఘాల అధ్యక్షులు, వీఓఏలు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిన సీపీఐ(ఎం) కార్యకర్తలు

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్

సీపీఐ(ఎం)జనచైతన్య యాత్ర ముగింపు సభకు బుధవారం నిజామాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు చలో హైదరాబాద్ తరలి వెళ్లి ఇందిరాపార్క్ వద్ద జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ సమైక్యంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ అనుసరించే విధానాలను నిరసించిన వ్యక్తులపై ప్రభుత్వం దాడులు దౌర్జన్యాలు చేయడమే కాక మతోన్మాద భావజాలం పెంచి ప్రజల్లో అనైక్యతను సృష్టించటానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ విధానాలను ఎండగట్టడం ప్రజలందరి కర్తవ్యం అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, సబ్బనిలత, వెంకటేష్, శంకర్ గౌడ్, గోవర్ధన్ జిల్లా కమిటీ సభ్యులు పి.సూరి, సుజాత, వై గంగాధర్, విగ్నేష్, కుతాడి ఎల్లయ్య , జవహర్ సింగ్, అరవ్ , విశాల్ తదితరులతోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్ :జన చైతన్య యాత్ర బహిరంగ సభకు పట్టణం నుంచి ఇంద్ర పార్క్ బయలుదేరిన సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. ఇందిరాపార్కు వద్ద జరిగే భారీ బహిరంగ సభలో సీపీఐ(ఎం) మాజీ అఖిలభారత కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్ హాజరవుతున్నారని అన్నారు. కార్పొరేట్ మోడీ విధానాలని వ్యతిరేకిస్తూ జాత నిర్వహించడం జరిగిందని అన్నారు. మోడీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జనచైతన్య యాత్ర చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య రవి, జవహర్ సింగ్, చిన్నయ్య, ఓంకార్, భగవాన్, విటల్, హైమత్ తదితరులు పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న నిజామాబాద్ జిల్లా నాయకులు

నిరుద్యోగులకు భరోసా కల్పించాలి

టీఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

టీఎస్పీఎస్సీ లీకేజీ నిరుద్యోగులకు భరోసా కల్పించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేయాలని, పేపర్ లీకేజీ వలన నిరుద్యోగులకు తీవ్ర ఆందోళన గురవుతున్నారని, అందుకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు భరోసా కల్పించేందుకు, నిరుద్యోగ భృతి నెలకు 10వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరారు. నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ బోర్డులో పేపర్ అమ్మకాలపై కేసీఆర్ స్పందించకుండా... నిరుద్యోగ లోకానికి భరోసా ఇవ్వకుండా ఉండటానికి వెనుక ఉన్నటువంటి మతలబు ఏంటని ప్రశ్నించారు. సిట్ దర్యాప్తు చేయకపోవడంలో ఎన్నో కోట్ల సందేహాలకు తావిస్తోంది అని అన్నారు. సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణకు పూనుకోవాలని అన్నారు. సమావేశంలో కర్క గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి, నగర నాయకులు రాజేష్, పవన్, కళ్యాణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్లకు రూ.15 లక్షలు ఇవ్వాలి

- బిఎల్‌పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్



ర్యాలీగా వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం రూ. 15లక్షలు ఇవ్వాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బిఎల్‌పి) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్‌చేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లోగల ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మాట్లాడారు. దండి వెంకట్, బీఎల్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరిగాద సిద్ధిరాములు మాట్లాడుతూ ప్లాట్‌లేనివారికి డబుల్‌బెడ్‌రూం, స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించి పదిశాతం కూడా అమలుచేయలేదన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్లాట్ ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు, ప్రభుత్వ స్థలాల్లో చిన్న చిన్న గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు పట్టాలు ఇస్తామని మంత్రివర్గం ప్రకటించిందని తెలిపారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం కోసం రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎల్‌పీ జిల్లా కన్వీనర్ కె.మధు, బిఎల్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బహుజన లెఫ్ట్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ శ్రీమాన్, గోపినాథ్, సంజీవ్, కపిల్, ఎజాజ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సర్పంచ్ విజయలక్ష్మి లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

విద్యార్థులకు పదవ తరగతి తొలి మెట్టని మంచి విద్యాబోధన చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా చూడాలని సర్పంచ్ నోముల విజయలక్ష్మి లక్ష్మారెడ్డి అన్నారు బుధవారం ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ నోముల విజయలక్ష్మి లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రాజు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మనోహర్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా రుణాలు ఇస్తాం

- ఐడిసిఎంఎస్ చైర్మన్ మోహన్
- నల్లవెల్లిలో మహాజన సభ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సహకార సొసైటీ పరిధిలో ఉన్న రైతులందరూ సహకార సొసైటీలో వ్యవసాయ పంట పొలాలపై రుణాలను తీసుకోవాలని ఎక్కువ సమయం తీసుకోకుండా వెంటనే వెంట రుణాలు అందజేసే సౌకర్యం సొసైటీ ద్వారా కల్పించడం జరిగిందని ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్ అన్నారు. బుధవారం ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి సహకార సొసైటీలో మహజన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ఐడిసీఎంఎస్ ఉమ్మడి జిల్లాల చైర్మన్, సొసైటీ చైర్మన్ సాంబార్ మోహన్ మాట్లాడుతూ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు సొసైటీ పరిధిలోని గ్రామాల్లో అవసరమున్న చోట గోదాముల నిర్మాణం చేపట్టామన్నారు. ఈసారి సహకార సొసైటీ చరిత్రలోనే మూడో వంతు ఎరువుల వాడకం జరిగిందని, కొరతలేకుండా ఎరువులను సరఫరా చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగానే లక్ష రూపాయల లోపు రుణమాఫీ త్వరలో వచ్చే అవకాశం ఉందన్నారు. రుణాలు తీసుకున్న రైతులు చెల్లించాలన్నారు. నల్లవెల్లి గ్రామంలో ఏటీఎం ఏర్పాటుచేశామని తెలిపారు. మూడు కోట్ల పైచిలుకు రుణాలను అందజేయడం జరిగిందని, సొసైటీలోనే రుణాలు పొందాలని తెలిపారు.. ఎల్టి, బంగారంపై రుణాలు అందజేస్తున్నా మన్నారు. మొండి బకాయిలు కట్టాలని డిసిసిబి బ్యాంకు ద్వారా అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారని తెలిపారు. కట్టని వారిపై చర్యలు తీసుకుంటారని అన్నారు. రుణాలను చెల్లించి తిరిగి పొంది సొసైటి అభివృద్ధి బాటలో వెళ్లడానికి సహకరించాలని చైర్మన్ కోరారు. అనంతరం సహకార సొసైటీ సీఈవో తేజ గౌడ్ మాట్లాడుతూ లావాదేవిల వివరాలను మహాజన సభ దృష్టికి తీసుకుని వచ్చి ఆమోదం పొందారు. వచ్చే నేల నుండి వరి ధాన్యం కొనుగోలు చేపడతామని రైతులందరూ వరి ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని చైర్మన్ సూచించారు. అంతకుముందు సొసైటీలో సభ్యత్వం కలిగి మృతి చెందిన సభ్యులకు సంతాపగ సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చెన్నవోయిన రమేష్, డైరెక్టర్లు పిప్పెర మురళి, పూదరి మనోహర్, శశిధర్ రెడ్డి, కన్నె జానకమ్మ నోముల శ్రీనివాస్ రెడ్డి, బాబురావు, కట్కురి నారాయణరెడ్డి, వి గంగాధర్, దిబ్బ రాజమణి, పల్లె భూమయ్య, క్యాషియర్ పి రాజన్న, నర్సయ్య, కంప్యూటర్ ఆపరేటర్ కె శ్రావణ్, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాంబారి మోహన్

బిజెపి హటావో.. దేశ్ బచావో

- ఉమ్మడి జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి : సీపీఐ



మాట్లాడుతున్న సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

"బిజెపి హటావో దేశ్‌కు బచావో" కార్య క్రమం విజయ వంతం చేయా లని సిపిఐ ఉమ్మడి జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 1 కొత్త కలెక్టర్ కార్యాలయం వద్ద గల ఫిట్టర్ యూనియన్ కార్యాలయంలో సిపిఐ ఉమ్మడి జిల్లా ముఖ్యుల సమావేశం ఉంటుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలకోసం ఏప్రిల్ 14 నుండి మే 15 వరకు దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరిగే "బిజెపి హటావో దేశ్ కు బచావో" కార్యక్రమం విజయవంతం చేయడం కోసం ఉమ్మడి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల ముఖ్యులు హాజరై ఉమ్మడి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, అడ్డికే.రాజేశ్వర్, కమలాపురం రాజన్న, రంజిత్, ఆనంద్, భానుచందర్ పాల్గొన్నారు.

కన్న కొడుకును కడతేర్చిన తల్లి

కెనాల్‌లో ముంచి హత్య

గతంలో ఒక కొడుకు ఇప్పుడు మరొకరు

నవతెలంగాణ-మాక్లూర్

నవమాసాలు మోసిన పేగు బంధంపైనే ఓతల్లి కర్కషంగా వ్యవహించింది. కసాయి తల్లి గతంలో ఒక కొడుకును ఇప్పుడు ఇంకో కొడుకును హతమార్చింది. పోలీసుల కథనం ప్రకారం... నిజామాబాద్‌లోని సంతోష్‌నగర్ 9వ డివిజన్ నాగారం ప్రాంతంలో భారత్ అనే యువకునితో ఇందల్వాయి మండలం తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన లావణ్యతో 14 సంవత్సరాల క్రితం వివాహమైంది. కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉండేవారు. మూడు సంవత్సరాల క్రితం కామారెడ్డిలో వాచ్ మెన్ చేస్తున్న సమయంలో తల్లి తొమ్మిది నెలల చిన్న కుమారుడుని దుప్పటిలో చుట్టి చంపినట్లు బంధువులు తెలిపారు. మూడు రోజుల క్రితం భర్త భారత్‌తో గొడవపడి ఆయనపై కత్తితో దాడి చేసి కడుపుపై గాయం చేసి ఇంటి నుచి వెళ్లింది. బుధవారం ఉదయం పెద్ద కుమారుడు రోహిత్(6) పిల్లవాడిని మాక్లూర్ మండలం బోర్గం (కె) గ్రామ శివారులోని దాస్ నగర్ సమీపంలో గల నిజాంసాగర్ కెనాల్‌లో ముంచి పక్కనే తల్లి కూర్చుంది. స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి ఎస్సై యాదగిరి గౌడ్, సీఐ నరహరి చేసుకుని తల్లి లావణ్యను అదుపులోకి తీసుకున్నారు. తండ్రి భారత్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఇదంతా మద్యం మత్తులో చేసినట్లు బావిస్తునమన్నారు.



బాలుడి మృతదేహం

విద్యార్థులు నాటక ప్రక్రియలో రాణించటం గొప్ప విషయం

ప్రముఖ కవి డాక్టర్ గణపతి అశోక్ శర్మ

నవతెలంగాణ-ఆర్మూర్

ఉన్నత పాఠశాల స్థాయిలో విద్యార్థులు నాటిక ప్రక్రియలో రాణించడం గొప్ప విషయమని, జిల్లాలో నాటిక ప్రక్రియలో విద్యార్థులు రాసిన పుస్తకం ఇదే మొదటిది అని ప్రముఖ అష్టావధానీ , కవి డాక్టర్ గణపతి అశోక్ శర్మ అన్నారు. మండలంలోని మంథని ఉన్నత పాఠశాల విద్యార్థులు రాసిన పుస్తకం ముచ్చట్లు ఆవిష్కరణ . కార్యక్రమం బుధవారం నిర్వహించినారు. నాటికలు రాయడంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన తెలుగు ఉపాధ్యాయులు కోకిల నాగరాజును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామలబాయిని అభినందించారు. కార్యక్రమానికి వక్తగా కవి రచయిత నాగుల రాజేందర్ గౌడ్ వ్యవహరించగా, పుస్తక పరిచయాన్ని కవి ,రచయిత ప్రవీణ్ శర్మ శ్రీనివాస్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పెంచిన కరువు భత్యాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీడీ కార్మికులకు ప్రభుత్వం పెంచిన కరువు భత్యాన్ని అమలు చేయాలని బుధవారం ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, బీడీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు వై.ఓమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన కరువు భత్యాన్ని ఏప్రిల్ 1 నుంచి చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.నర్సింగరావు, బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.భానుచందర్, సహాయ కార్యదర్శి డి.మహేష్, ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బొటానికల్ టూర్



టూర్‌కు వెళ్లిన విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బొటాని కల్ టూర్ లో భాగంగా బీఎస్సీ లైఫ్ సైన్స్ విద్యార్థులు హైదరా బాద్‌లోని పటాన్ చెరువు దగ్గర ఇక్రిషాట్‌ను సంద ర్శించారు. అక్కడ జరిగే పరిశోధనల గురించి ప్రొఫెసర్ డాక్టర్ అరుణ్ బాలమట్టి వివరంగా వివరించారు. ల్యాబ్స్ ను సందర్శించడం జరిగింది. ఇందులో కళాశాల అధ్యాపకులు బి సంతోష్ బాటని టీ ప్రవీణ్ కుమార్ బయోటెక్ లక్ష్మణ్ గౌడ్, పిడి యజ్ఞశ్రీ బాటని నహియా నయాబ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అత్యధిక జీపీఏ సాధించాలి

హెచ్ఎం సురేష్, సర్పంచ్ శ్వేత గంగారెడ్డి



మాట్లాడుతున్న హెచ్ఎం సురేష్

నవతెలంగాణ- (వేల్పూర్) ఆర్మూర్

పదవ తరగతి విద్యార్థులు అత్యధిక జీపీఏలతో విజయం సాధించాలని మండలంలోని పచ్చల నడకుడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, సర్పంచ్ శ్వేత గంగారెడ్డి అన్నారు. పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో వారు మాట్లాడుతూ.. వీడ్కోలు సమావేశం భవిష్యత్ కార్యక్రమం నిర్వహించే వేదికగా పేర్కొన్నారు. పరీక్షల్లో పది జీపీఏ మార్కులు తెచ్చుకొని వంద శాతం రిజల్ట్ సాధించాలని సూచించారు. ఎస్వీ టెక్నాలజీ ప్రతినిధులు శ్రీమన్ శ్రీధర్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు ,పెన్నులను పంపిణీ చేశారు .రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ రాము, విడిసి సభ్యులు, ఉపాధ్యాయులు షేక్ మదర్, గోపాల్ ,గంగ నరసయ్య ,రవీందర్ గౌడ్ ,లింబాద్రి స్వామి, దేవానంద్ ,గణేష్, ఉషారాణి ,కళావతి, రమారాణి తదితరులు పాల్గొన్నారు..

7న సైకిల్ ర్యాలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యంపై అవగాహన ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని నిజామాబాద్ జిల్లా న్యాయ సేవ సంస్థ అధ్వర్యంలో నిజామబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం సహకారంతో ఉదయం 7 గంటలకు జిల్లా కోర్టు నందు సైకిల్ ర్యాలీ ప్రారంభం జరుగుతుందని నిజామాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి సునీత కుంచాల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పులాంగ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి కోర్టులో ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

గ్రామ అభివృద్ధే దేశాభివృద్ధి

- ఇదే జాతీయ సేవా పథకంలో
- నిశిత కళాశాల విద్యార్థులు
- గ్రామాన్ని దత్తత తీసుకుని సేవాకార్యక్రమాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జాతీయ సేవా పథకం భారత ప్రభుత్వం 1969లో ఈకార్యక్రమం ప్రారంభించింది. విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా విద్యార్థులు సంఘసేవ చేసే అవకాశాలు కల్పించింది. క్యాంపస్ అండ్ కమ్యూనిటీ', 'కాలేజ్ అండ్ విలేజ్', 'నాలెడ్జ్ అండ్ యాక్షన్' లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏ సంఘం లేదా సమాజం (కమ్యూనిటీ)లో పనిచేస్తున్నారో అర్థం చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. సమాజం (కమ్యూనిటీ) అవసరాలు, సమస్యలను గుర్తించడం పరిస్కారంలో సామాజిక, పౌర బాధ్యతలను పెంపొందించు కోవడం, వ్యక్తిగత, కమ్యూనిటీ సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొనడంలో వారి జ్ఞానాన్ని ఉపయోగించుకోవడానికి ఇలాంటివి ఉపయోగపడతాయి. నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను, ప్రజాస్వామిక విలువలను పెంచుకోవడం, అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం, జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యాన్ని అభ్యసించడం ఎన్ ఎన్ ఎన్ లక్ష్యం. ఇందు కోసం నిశిత కళాశాల విద్యార్థులు 240గంటలు సేవాకార్య క్రమాలు చేపట్టారు. కేశాపూర్ గ్రామాన్ని మూడేళ్లపాటు దత్తత తీసుకుని కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతూ గ్రామస్తులకు ప్రతి అంశంపై అవగాహన కల్పిస్తున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందించుకోవడానికి, సమస్యలను తెలుసుకునేందుకు అవకాశం కలిగిందని విద్యార్థులు అంటున్నారు.





గ్రామంలో రోడ్లను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

జాతీయ సేవా పథకం రావడం హరించదగ్గ విషయం

నిషిత కామర్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ జయంత్ రెడ్డి



తమ కళాశాలకు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఎన్ఎస్ఎస్ యూనిట్ లోని విద్యార్థులు రెండు సంవత్సరాల వ్యవధిలో 240 గంటలు సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా ఎన్ఎస్ఎస్ వాలంటరీలను యూనివర్సిటీ ద్వారా ఎన్ఎస్-ఎస్ సర్టిఫికెట్ అందజే యడం జరుగుతుంది. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులకు విద్యతోపాటు సమాజంపైన అవగాహన కలుగుతుంది.

కేశాపూర్ గ్రామాన్ని సుందరంగా మార్చడమే లక్ష్యం

ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ఎస్ఎస్

యూనిట్ డి రాజన్న



నిషిత కామర్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో కేశాపూర్ గ్రామాన్ని 2023 నుండి మూడు సంవత్సరాల పాటు దత్తత తీసుకున్నాం. అనేక కార్యక్రమాలు నిర్వహించి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం. ప్రతి అంశంపై ప్రజలకు విద్యార్థులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు సైతం ఇస్తాం.

ఎన్ఎస్ఎస్ వాలంటరీగా ఉండడం గర్వంగా ఉంది: నల్లగంట అక్షిత

బీఎస్సీ ఎంఎస్‌డిఎస్ ద్వితీయ సంవత్సరం



కేశపూర్ గ్రామంలో చేపట్టిన కార్యక్రమాల వల్ల తమకు గ్రామం పట్ల అవగాహన అలాగే గ్రామంలోని సమస్యలను అర్థం చేసుకొని అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా తమకు అత్యవసరాలను ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందించు కోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలోని ప్రజలకు సైతం అవగాహన కల్పిస్తూ తామూ నేర్చుకుంటూ ఇతరులకు నేర్పించడం ఆనందంగా ఉంది.

గ్రామాన్ని దత్తత తీసుకోవడం అభినందనీయం

కేశపూర్ గ్రామ సర్పంచ్ మెల్ల వనిత సుభాష్



నిషిత కామర్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ఈనెల 25 నుండి 31వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తమ గ్రామాన్ని దత్తత చేసుకొని వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. రోడ్లను పరిశుభ్రపరచడ,ం పార్కులలోని పిచ్చి మొక్కలను తొలగించడం, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించారు. పలు కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇతర కళాశాలవారు కూడా ఆదర్శంగా తీసుకొని గ్రామాలను దత్తత తీసుకుంటే బాగుంటుంది.

నీరు కలుషితం అవాస్తవం : ఎంపీపీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కాచాపూర్ గ్రామంలో భూగర్భ జలాలు కలుషితమయ్యాయని అనడం కల్పితమని ఎంపీపీ గాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం కాచాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బైండ్ల సులోచన సుదర్శన్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన కొందరు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక భూగర్భజలాలు కలుషితమయ్యాయని విలేకరులను తప్పుదోవ పట్టించి అవాస్తవాలు ప్రచురించేలా ఒత్తిడి తెచ్చారని ప్రజలు అవాస్తవాలను నమ్మవద్దని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, ఉప సర్పంచ్ సిద్ధ గౌడ్, మండల కో ఆప్షన్‌మెంబర్ ఎస్కే సుల్తానా, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అబ్బ బాలకిషన్, గ్రామపెద్దలు జీవన్‌రెడ్డి, రాపర్తి రాజాగౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, గ్రామ కార్యదర్శులు మహిళా సమైక్య సభ్యులకు స్వచ్ఛ భారత్‌పై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. గ్రామాలలో మరుగుదొడ్లు లేనివారిని గుర్తించి వారికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టే విధంగా గ్రామ కార్యదర్శులు సర్పంచ్‌లు అవగాహన కల్పించాలని, ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యులకు రక్షణ, గౌరవం ఉంటుందన్నారు. వీటి బాధ్యత పంచాయతీ కార్యదర్శులకు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ మహబూబ్, పిట్లం ఎంపీఓ బ్రహ్మం, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

భూమి కోసం పోరాటం

- 3వ రోజుకు చేరుకున్న రిలేనిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులు, బాధితులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

మాభూమి మాకు ఇప్పించాలని మండలంలోని నెమ్లి గ్రామానికి చెందిన రైతులు వారి భార్య పిల్లలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపడుతున్న రిలే నిరాహార దీక్ష బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. బాన్సువాడ సీపీఐ(ఎం) నాయకులు జె.రవీందర్ ఆధ్వర్యంలో ఈ దీక్ష చేపడుతున్నారు. కాగా బుధవారం ఉదయం నసురుల్లాబాద్ ఏఎస్ఐ దీక్ష వద్దకు వచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. 'పట్టాలు ఇచ్చారు గానీ.. సరిహద్దులు చూపలేద'ని రైతులు వివరించారు. స్థానిక తహసీల్దార్ బావయ్య వద్దకు బాధితులు, ఏఎస్ఐ వెళ్లగా.. పట్టాలిచ్చిన వాటికి భూమి చూపిస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. బాధితుడు ఫిర్యాదు మేరకు బాన్సువాడ ఆర్డీవోకు సమస్యను ఫోన్ ద్వారా వివరించగా బాధితులను ఆర్డీఓ ఆఫీస్‌కు పంపించాలని ఆర్డీఓ ఆదేశించారు. దీంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్డీఓను కలువగా ఆ సర్వే నెంబర్లు భూమి ఎంత మిగులు ఉందో తెలుసుకొని వెంటనే సర్వే నిర్వహించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆర్డీవో ఆదేశించారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు



సదాశివనగర్ : వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు

నవతెలంగాణ-సదాశివనగర్/లింగంపేట్

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రిన్సిపాల్ శివరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాల జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకువచ్చినట్టు అని తెలిపారు. విద్యార్థి జీవితం మళ్ళీ రాదని.. గొప్ప గొప్ప మేధావులు విద్యార్థి జీవితం నుంచి కష్టపడి చదవి ఎదిగారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరాజ్, వల్లభ్‌రావు, జ్యోతి కిరణ్, స్వరూప, లక్ష్మి నారాయణ, రాములు, శ్రీనివాస్, కలిద్ హైమద్, వెంకటేశమ్, నబీ, అనురాధ, కృష్ణ, నగేష్, స్వప్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని లింగంపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బండి రాజయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రామస్వామి, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసిన ఘనుడు.. ఎన్టీ రామారావు

- టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-వర్ని/తాడ్వాయి

పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసిన ఘనుడు.. ఎన్టీ రామారావు అని పలువురు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గంలోని శ్రీనగర్ గ్రామంలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



తాడ్వాయి : నివాళులర్పిస్తున్న నాయకులు

తాడ్వాయి : మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షులు కమ్మరి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు కాస్మాల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఫామాయిల్ సాగు చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

రైతులు ఫామాయిల్ పంట సాగు చేసుకొని అధిక లాభాలు పొందవచ్చని ఇండియాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పెడ్ విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ కాళీదాస్ అన్నారు. బుధవారం మండలంలోని అంచనూరు గ్రామ శివారులో ఫామాయిల్ పంటలపై జిల్లా రైతులకు విశ్వతేజ్ ఫామాయిల్ కంపెనీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామాయిల్ పంటలసాగుతో రైతులు అనేక లాభాలు పొందవచ్చని, ఫామాయిల్ పంట సాగు మొదలు అయినా నాలుగేండ్ల తరువాత పంట దిగుబడి ఎకరానికి నాలుగు టన్నులు పంట దిగుబడి వస్తు ప్రతి ఏటా పంట దిగు బడి వస్తుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సలహాలు అందిస్తామని తెలిపారు. విశ్వతేజ్ కంపెనీ, వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ, ఫామాయిల్ పంటలతో రైతులకు మంచి ఆదాయం వచ్చేలా కంపెనీ కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మల్లేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, జిల్లా హార్టికల్చర్ అధికారి రాజు, విశ్వతేజ్, ఫామాయిల్ కంపెనీ జనరల్ మేనేజర్ మల్లేశ్వర్ రావు, యండీ నవీన్, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పవన్, అసిస్టెంట్ మేనేజర్ సత్య నారాయణ, కస్టర్ మేనేజర్ ప్రశాంత్, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, సర్పంచ్ సమత స్వామిగౌడ్, వ్యవసాయ అధికారులు పవన్, కృష్ణరెడ్డి, ఏడీఏ అన్నపూర్ణ, వివిధ మండలాల రైతులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విశ్రాంత శాస్త్రవేత్త

రైతుల తోడ్పాటుతోనే సంఘాల అభివృద్ధి

- సహకార సంఘం అధ్యక్షులు
- పలుచోట్ల సహకార సంఘాల మహాజన సభలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఎడపల్లి : రైతులు సహకార సంఘాలకు తోడ్పాటు అందించినప్పుడే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అభివృద్ధి బాటలో కొనసాగుతాయని ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆవరణలో మహాజన సభను నిర్వహించారు. అధ్యక్షులు పోల మల్కారెడ్డి అధ్యక్షత సభ నిర్వహించారు. అంతకుముందు కార్యదర్శి రాజారాం సహకార సంఘానికి సంబంధించిన లావాదేవీల ఖర్చు వివరాలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడారు. రైతులకు లక్ష రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేసేందుకు పాలకవర్గం తీర్మానం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నష్టాల్లో ఉన్న సహకార సంఘాన్ని అనతికాలంలోనే పాలకవర్గంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో లాభాల బాటలోకి తెచ్చామన్నారు. ఎడపల్లి సహకార సంఘం పరిధిలోనే వడ్డేపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వడ్డేపల్లి గ్రామానికి చెందిన రైతులు సంఘం అధ్యక్షులు మల్కారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, కార్యదర్శి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

తాడ్‌బిలోలి సొసైటీని పునరుద్ధరించాలి..

రెంజల్ : గతంలో రెంజల్ సొసైటీలో విలీనం చేసిన తాడ్‌బిలోలి సొసైటీని పునరుద్ధరించాలని పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రెంజల్ సింగిల్ విండో కార్యాలయంలో సొసైటీ చైర్మన్ మొయినుద్దీన్ అధ్యక్షతన మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలను రైతులు సకాలంలో చెల్లించి సొసైటీని అభివృద్ధి చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్వరమే ఏర్పాటు చేసి రైతులకు సహకరించాలని తీర్మానం చేశారు. 2015 నుంచి 19 వరకు జరిగిన ఆడిట్ అవకత వకలపై అధికారులతో విచారణ జరిపించాలని రైతు నిస్సిరఫ్ జమా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రశాంత్, అగ్గు నారాయణ, ఖదీర్ పాషా, పుట్టి సాయిరెడ్డి, అంచే సుధాకర్, కళావతి, బుడొల్ల సాయిలు, కార్యదర్శి వై.రాము, సాయి బాబా, హరీష్, కిషోర్, ఎల్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వర్ని : మండలంలోని జాకోర గ్రామంలో సహకార సంఘ మహాజన సభ అధ్యక్షులు కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు యాసంగి పంటకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఈ సభలో కార్యవర్గ సభ్యుల సమక్షంలో సంఘానికి కావలసిన నూతన గోదాం భవన నిర్మాణం, ఏకకాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, ఓటీఎస్ స్కీం డిసెంబర్ 2023 వరకు పొడగింపు చేయుట కొరకై డీసీసీబీ చైర్మన్‌కు తెలుపుటకు తీర్మానం చేశారు. ప్రభుత్వం ఆదేశాల వచ్చిన వెంటనే కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చర్చించారు. ఈ మహాజన సభలో కార్యవర్గ సభ్యులు కెంపుల సాయిలు, విష్ణువర్ధన్‌గౌడ్, బంజ గంగారం, చిన్న లక్ష్మయ్య, రైతు సమావేశం అధ్యక్షులు బుడ్డోళ్ళ బాలయ్య, మండలాధ్యక్షులు గిరి, రాజు, దత్తు సంఘ సభ్యులు సిబ్బంది తరులు పాల్గొన్నారు.



ఎడపల్లి : మాట్లాడుతున్న పోల మల్కారెడ్డి

ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు

- ప్రొఫెసర్ డాక్టర్ రామ్ సింగ్
- విద్యార్థులకు పలుచోట్ల పరీక్ష అట్టలు పంపిణీ



లింగంపేట్ : పరీక్ష అట్టలు పంపిణీ

నవతెలంగాణ-విలేకరుల బృందం

లింగంపేట్ : విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని బానాపూర్, పోల్కంపేట్, మోతే, నల్లమడుగు, లింగంపేట్, లింగంపల్లి ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పరీక్ష కిట్లను ప్రొఫెసర్ డాక్టర్ రామ్‌సింగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు భయభ్రాంతులకు గురికావద్దన్నారు. గాంధారి మండలంలోని మారుమూల గిరిజన తండా రామలక్ష్మం పల్లి తండాలో జన్మించి నేడు ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ రామ్‌సింగ్ చేసిన సేవలను మండల విద్యాధికారి రామస్వామి కొనియాడారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, రవి, వహీద్ సిద్ధికి, రవికుమార్, తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి.. (పాటో)

పిట్లం : విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి, పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బాలికల, బాలుర, ఉర్దూ మాధ్యమ ఉన్నత పాఠశాలలకు చెందిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న 250 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులను ఉచితంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పదవ తరగతి తొలిమెట్టని అందుకు కష్టపడి ఇష్టంతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పరీక్షల సమయంలో ఎలాంటి భయభ్రాంతులకు గురికావొద్దని సూచించారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్‌రావు, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు, తడ్కోల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట్: మండలంలోని ఆర్గొండ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శ్రీ సాయి క్రిష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలు బాగా రాసి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సాగర్, ఎంపీటీసీ హాజీ నాయక్, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : మండలంలో అన్నాసాగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను, పెన్నులను బీజేవైఎం మండలా ధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు సాయి కిరణ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ సుజాత రాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కురుమ సాయిబాబా పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ..

నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ మండలాధ్యక్షులు దేశబోయిన సాయిలు, ఎంపీడీవో రఘు విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పరీక్షలు భయం లేకుండా రాసి మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ బూరుగుపల్లి సత్యనారాయణ, నాయకులు ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : బోధన్ పట్టణంలోని బస్వతారకనగర్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో బీజేపీ బోధన్ సోషల్ మీడియా కన్వీనర్ గంగుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పరీక్ష అట్టలను, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. విద్యార్థులకు ప్రాథమిక, ఉన్నత విద్య పటిష్టంగా ఉంటేనే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోగలరని అన్నారు. రాబోయే వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని వృథా చేయకుండా కంప్యూటర్ పరిజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటలపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, రవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పిట్లం మండలంలో..

పసుపు వాగులో పడి విద్యార్థి మృతి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి (14) మంగళవారం మద్యాహ్నం తన స్నేహితులతో పసుపు వాగులో ఈతకు వెళ్లి వాగులో మునిగిపోయి చనిపోయినట్టు బోధన్ పట్టణ ఎస్సై నరేష్ తెలిపారు. మృతుని తండ్రి శ్రీకాంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బోధన పట్టణంలోని విజయ సాయి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న తన కుమారుడు ఇంటి వద్ద ఉండగా మంగళవారం అతను స్నేహితులు విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటికి వెళ్లి స్టడీ హవర్ ఉందని తీసుకెళ్లారు. రాత్రి అయినా తన కుమారుడు ఇంటికి రాకపోవడంతో పాఠశాలకు వెళ్లి విచారించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికిన ఆచూకి లభించలదు. దాంతో అతని తీసుకువెళ్లిన స్నేహితులను అడగగా తమకు తెలియదని సమాధానం ఇచ్చారు. తిరిగి బుధవారం వారిని అడగగా స్టడీ హవర్లో భాగంగా పసుపు వాగులో ఈత కోసం వెళ్ళామని వాగులో విష్ణువర్ధన్ రెడ్డి మునిగిపోయాడని తెలిపారు. బుధవారం వెళ్లి చూడగా తన కుమారుడు శవమై నీటిలో తేలి ఉన్నాడు. గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. తన కుమారుడి మృతికి అతని ఇద్దరు స్నేహితులే కారణమని అనుమానం వ్యక్తం చేస్తూ బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య


నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని భాగిర్తిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్ (43) అనే వ్యక్తి అప్పుల బాధ భరించలేక బుధవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మణ్ గత కొంతకాలంగా అప్పుల బాధ భరించలేక తీవ్ర మనోవేదనతో జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.

అంతర్జాతీయ క్రీడల్లో సత్తాచాటిన 'ప్రతిభ'కు గౌరవ వేతనం, శిక్షణనందించాలి

నవతెలంగాణ-పిట్లం

అంతర్జాతీయ స్థాయి అయిదు వేర్వేరు క్రీడల పోటీలో సత్తా చాటి 7 అంతర్జాతీయ పతకాలు సాధించిన తక్కడపల్లి ప్రతిభకు హైదరాబాద్ రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ చైర్మన్ ఆంజనేయులు గౌరవ వేతనంతోపాటు శిక్షణ ఇవ్వాల్సిందిగా ప్రభుత్వానికి సూచించారు. బుధవారం రాష్ట్ర రాజధాని ఆయన చాంబర్లో ప్రతిభకు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కడపల్లి ప్రతిభ అతి పిన్నవయసులో తెలంగాణ రాష్ట్ర మొదటి సర్టిఫైడ్ మహిళా బాక్సింగ్ కోచ్‌గా ఎదగడం అభినందనీయమని, ఆమెకు స్టేడియంలో నందు గౌరవ వేతనముతో పాటు శిక్షణ అందించాలని ప్రభుత్వానికి సూచించారు. అంతర్జాతీయ పతకాలు పొందిన మొదటి వ్యక్తి అయిన ప్రతిభ దేశానికి గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.



క్రీడాకారిణిని అభినందిస్తున్న చైర్మెన్

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం

- పలుచోట్ల కంటివెలుగు ప్రారంభం

నవతెలంగాణ-విలేకరుల బృందం

పిట్లం : అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ సరోజ శివాజీ రావు అన్నారు. బుధవారం మండలంలోని ధర్మారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అంధత్వ నివారణ లక్ష్యసాధనంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తూ మొదటి విడత పూర్తి చేసుకుని రెండో విడత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆమె పేర్కొన్నారు. అందుకుగానూ గ్రామంలోని 18 సంవత్సరాలు నిండిన కంటి జబ్బుతో బాధపడుతున్న వారు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ కామ్‌సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండలంలోని ఖండేభల్లూర్ గ్రామంలో రెండవ విడత కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ మహనంద శివరాజ్ దేశాయి బుధవారం ప్రారంభించిట్టు జేపీఎస్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరేశం, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌సింగ్, శివరాజ్ దేశాయి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జుక్కల్ : శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

నసురుల్లాబాద్ : మండలంలోని మిర్జాపూర్ గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెరిక శ్రీనివాస్, సర్పంచ్ పురం లక్ష్మి వెంకటరమణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎంపీఓ రాము, జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ మజీద్, సొసైటీ చైర్మన్ మారుతి పటేల్, ఎంపీటీసీ రమాదేవి కృష్ణ, సీనియర్ నాయకులు సాయిలు యాదవ్, సూపర్వైజర్ నర్సవ్వ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని దేనికలాన్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పోరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పనులతోనే ప్రగతికి

నవతెలంగాణ-రాజంపేట్

పల్లె పనులే ప్రగతికి ఆధారమని ఎంపీడీవో బాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పొందుర్తి గ్రామంలో ఉపాధిహామీ పనులను పరిశీలించి జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, ప్రతి రోజు రెండు పని ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. ఎఫ్ఏ శ్యామ్, పీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-నసురుల్లాబాద్/వర్ని/జుక్కల్

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, రక్తహీనతను అధిగమించేందుకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణి, సర్పచ్ పురం లక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, చిరు ధాన్యాల (మిల్లెట్స్)పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ వాణి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగానే ప్రీ స్కూల్ పిల్లలకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమాదేవి కృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వర్ని(మోస్రా) : మండలంలోని గోవూర్ గ్రామంలో పోషక పక్వాడపై మహిళలకు ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత అవగాహన కల్పించారు. మహిళలలో రక్తహీనత లోపం లేకుండా ఉండాలంటే పోషకమైన ఆహారం తీసుకోవాలని పోషక పక్వాడ్ భాగంలో వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సురేఖ, భాగ్యలక్ష్మి, ఆశావర్కర్లు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండలంలోని చిన్నఎడ్గి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించినట్టు సెంటర్ టీచర్ చంద్రకళ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, జేపీఎస్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



నసురుల్లాబాద్ : అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ వాణి

చిరుధాన్యాలపై అవగాహన



నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో బుధవారం పోషణ పక్షంలో చిరుధాన్యాల ప్రదర్శన నిర్వహించి వెల్ బేబీ షోలో చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా ఐసిడిఎస్ పీడీ సుధారాణి, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ దు మ్మాజి శ్రీనివాస్, ఏసీడిఓ జ్యోతి, సీడీపీఓ భార్గవి, సెక్టర్ సూపర్వైజర్ సుమలత, ఏఎన్ఎం గిరిజ, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, హైస్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

పాఠశాలలకు కుర్చీల వితరణ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బిఐ బుధవారం కుర్చీలను వితరణ చేసినట్టు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం అశోక్ తెలిపారు. ప్రైమరీ పాఠశాలకు ఆరు కుర్చీలు హై స్కూల్‌కు ఆరు కుర్చీలు బ్యాంకు మేనేజర్ జి రవీందర్ అందజేసినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవీందర్ ప్రధానోపాధ్యాయులు రేణుక , అశోక్, ఎస్ఎంఎస్సీ చైర్మన్లు కుమార్, కే రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణ ఇలాగేనా..?

- మొక్కలు ఎండిపోవడంతో కలెక్టర్ సీరియస్
- కొత్త మొక్కలు నాటి సంరక్షించాలి



మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని కుమ్మన్‌పల్లి, సాలంపాడ్ గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన నర్సరీలను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు బోధన్ పర్యటనలో భాగంగా బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. నర్సరీల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, అక్కడక్కడ మొక్కలు ఎండిపోయి ఉండడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎండిపోయిన మొక్కలను తక్షణమే తొలగించి వాటిస్థానంలో కొత్త మొక్కలు నాటాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఎండకాలం సందర్భంగా వేడిమి నుంచి మొక్కలకు నీడ కోసం గ్రీన్‌షెడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా మొక్కలకు నీటిని అందించాలని ఆదేశించారు. గ్రామ జనాభాకు అనుగుణంగా నర్సరీలలో మొక్కలు పెంచాలని ఆదేశించారు. అంతకుముందు ఆయన బోధన్ శివారులోని పాండు తర్ప వద్ద ప్రజాపయోగ అవసరాల నిమిత్తం ఇదివరకు ప్రభుత్వం సేకరించిన భూములను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఈ భూములకు సంబంధించిన వివరాల గురించి బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 67 ఎకరాల భూమిని ప్రభుత్వపరంగా సేకరించడం జరిగిందని తెలిపారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల కోసం పది ఎకరాలు, కేంద్రీయ విద్యాలయానికి ఎనిమిది ఎకరాలు కేటాయించారని, వివిధ వర్గాల లబ్ధిదారులకు కూడా ఇక్కడ నివాస స్థలాలు అందించారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా పాండు తర్ప వద్ద నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను కలెక్టర్ సందర్శించి, రోడ్డు వసతి, ఇతర సదుపాయాలను పరిశీలించారు.

కంటి వెలుగు శిబిరం తనిఖీ..

సాలూర మండలం కుమ్మన్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ప్రతిరోజు సగటున శిబిరానికి ఎంతమంది నేత్ర పరీక్షల కోసం వస్తున్నారు, సరిపడా కంటి అద్దాలు అందుబాటులో ఉన్నాయా, ఈ శిబిరాల ద్వారా ప్రజలు ఇంకా ఎలాంటి సేవలను ఆశిస్తున్నారు, తదితర వివరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా శిబిరాలకు వచ్చిన వారందరికీ మెరుగైన సేవలందించాలని, అవసరమైన వారికి తప్పనిసరిగా కంటి అద్దాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యానికి మించి కంటి పరీక్షలు నిర్వహించాలని, శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులకు హితవు పలికారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు.

సాలూర పీహెచ్‌సీలో డాక్టర్‌ను నియమించాలి..

సాలూర మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, కావున సాలూర పీహెచ్‌సీకి వైద్యులను నియమించాలని బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు విన్నవించారు. బుధవారం ఆయన కుమ్మన్‌పల్లి, సాలంపాడ్ గ్రామాలలో పర్యటించిన సందర్భంగా ఎంపీపీ సావిత్రి కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. వైద్యుల నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చినట్టు ఎంపీపీ తెలిపారు. అనంతరం కలెక్టర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, ఎంఆర్ఓ మమత, ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు గంగాధర్, నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, ఎంపీఓ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

- ఎంపీఓ ప్రకాష్



బకాయిలు వసూలు చేస్తున్న కార్యదర్శులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నులను సకాలంలో చెల్లించాలని ఎంపీఓ ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని వెల్లుట్లపేట్, వెలుట్ల, కల్యాణి గ్రామంలో మొండి బకాయిలను వసూలు చేశారు. ఈ సందర్భంగా పన్ను చెల్లించని వారికి నోటీసులు ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ కార్యకర్తల చేరిక

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ చేస్తున్న అభివృద్ధి పనులను, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సదాశివనగర్ మండల ఉత్తునూర్ గ్రామానికి చెందిన 25 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే జాజాల సురేందర్ అధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఘనంగా టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు డాక్టర్ రాములు అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఎచరిత్ర, ఆనాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం పోరాటం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు ముస్కు ముత్తేన్న, గురుడు దయానంద్, శ్రీధర్, సాయరెడ్డి, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇందూరు యువత సేవలు అభినందనీయం

- సీపీ నాగరాజు



మాట్లాడుతున్న సీపీ నాగరాజు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మనసుని కదిలించే మానవత్వపు సేవలు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించడం అభినందనీయమని సి.పి కె.ఆర్ నాగరాజు(ఐపీఎస్) అన్నారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వారి కార్యలయంలో ఏర్పాటు చేసిన విశిష్ట సేవా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ సీపీ నాగరాజు మాట్లాడుతూ.. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు మనసుని కదిలించే కార్యక్రమాలని అన్నారు. తన సర్వీస్‌లో ఇలాంటి సంస్థని చూడలేదని, తన పదవీకాలం అనంతరం ఇలాంటి సంస్థ స్థాపించి ఇందూరు యువత ఆదర్శంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. సమాజం వెలివేసిన ఎంతోమంది ఆనాథలకు పునర్జన్మనిచ్చేది ఇందూరు యువతనేనని కొనియాడారు. అనంతరం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రతినిధులను సన్మానించారు. సన్మాన గ్రహీతలు కార్తిక్, ఆదిత్య, సురేష్, వినోద్, గంగారాం, అనిల్, గణేష్ లను సన్మానించారు. కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, దారం గంగాధర్, లక్కంపల్లి సంజీవ్ రావ్, సుజాత, వాల బాలకిషన్, సుభాష్, వినయ్, అమర్, సతీష్ శ్రీకాంత్ , నాగరాజు మరియు సంస్థ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహనా సదస్సును బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్, పోలీస్ సిబ్బంది మురళి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలోని హనుమాన్ మందిరం నుంచి మస్తాన్ ఇంటి వరకు సీసీ రోడ్డు పనులను సర్పంచ్ బైండ్ల రాజు, ఎంపీటీసీ గంగలత భూమేష్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇమ్రాన్, స్థానిక నాయకులు రాజాగౌడ్, రాయనర్సు, శాల రాజయ్య, అప్సర్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ బాధితులకు సన్మానం

నవతెలంగాణ-రెంజల్

ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్షయ నిర్మూలనపై వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం స్థానిక రైతు వేదికలో క్షయ వ్యాధిని జయించిన ముగ్గురికి స్థానిక సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, డాక్టర్ వినయ్‌కుమార్, వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం క్షయవ్యాధిని గుర్తించడానికి ప్రతి పల్లెల్లో కృషిచేసిన ఆశాలకు ధ్రువీకరణ పత్రాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఈవోలు కరిపే రవీందర్, శ్రావణ్ కుమార్, ఆరోగ్య సూపర్వైజర్ మాలంబి, పీ.హెచ్.ఎన్.రాణి, క్షయవ్యాధి అధికారి మంజుల, అంగన్వాడీ టీచర్లు, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

'చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ'కు విశిష్ట సేవా పురస్కారం

నవతెలంగాణ-బోధన్

బోధన్ చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి ఇందూర్ యువత స్వచంద సేవ సంస్థ వారు బుధవారం నిజామాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విశిష్ట సేవా పురస్కారాన్ని సీపీ నాగరాజు అందించారు. ఈ సందర్భంగా సీపీ నాగరాజు మాట్లాడుతూ.. యువత సామాజిక సేవ పట్ల ముందుండి సమాజ సేవ చేయాలని కోరారు. ఈ నెల 31న తన ఉద్యోగ విరమణ చేస్తున్నందున తాను సైతం మీలాగే ఒక స్వచ్ఛంద సేవ సంస్థ ఏర్పాటు చేసి పది మందికి సహాయ పడుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సీపీ నాగరాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వినోద్ కుమార్, ముత్యాల సందీప్, ఉప్పరి శ్రీకాంత్, జాదవ్ ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే పార్టీ ధ్యేయం



మాట్లాడుతున్న పెర్క శ్రీనివాస్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రజా సంక్షేమమే పార్టీ ధ్యేయమని బీఆర్ఎస్ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నెమ్లిలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని మండలాధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యకర్తలందరూ సోదరభావంతో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రజల గురించి ఎంతో గొప్పగా ఆలోచించే వ్యక్తి మనకు ముఖ్యమంత్రిగా ఉండటం మన అందరి అదృష్టమన్నారు. కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేసి మరోసారి పార్టీకి అఖండ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్‌మెంబర్ మజీద్, ఎంపీటీసీ భర్త హనుమంతు, నాయకులు భుమేష్, వీరారెడ్డి గంగారం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సురేందర్‌రెడ్డి



పనులు ప్రారంభిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

గ్రామాలాభివృద్ధే కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అంబం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృషితో అంబం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు దేవాలయాల ప్రహరీ నిర్మాణాలకు 30 లక్షల వరకు నిధులను మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజి గంగారం, సర్పంచ్ భాగ్య భూషణం, ఎంపీపీ సుజాత నాగేందర్, ఎంపీటీసీ మంత్రి లక్ష్మీ గంగారం, మాజీ ఎంపీటీసీ పట్టేపు రాములు, మండలాధ్యక్షులు పత్తి లక్ష్మణ్, గ్రామ అధ్యక్షులు స్నానం హనుమన్లు, సోషల్ మీడియా లాల్ మహమ్మద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టిగా ముందుకు సాగినప్పుడే అభివృద్ధి

- రుణాలు చెల్లించి సహకరించాలి
- పలు చోట్ల సొసైటీ మహాజనసభ



ధర్పల్లి : మాట్లాడుతున్న చైర్మన్



కమ్మర్‌పల్లి : మాట్లాడుతున్న చైర్మన్

నవతెలంగాణ-ధర్పల్లి/కమ్మర్‌పల్లి

సంఘ అభివృద్ధికి సంఘంలోని అన్ని గ్రామాల రైతులు సహకారం అందించినప్పుడే సంఘం ముందుకు సాగే అవకాశం ఉందని చైర్మన్ రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామడుగు ప్రాజెక్ట్ గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభ చైర్మెన్ ధర్మయ్య గారి రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సొసైటీ లావాదేవీల నివేదికను కార్యదర్శి ప్రవీణ్ సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం కొన్ని సమస్యలపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు చైర్మెన్, పాలక వర్గం సభ్యులకు సమాధానం ఇచ్చారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ.. ఏమైనా ఇబ్బందులుంటే సమిష్టిగా చర్చించి అభివృద్ధి చేసుకోవడం ఈ మహాజన ఉద్దేశమని అన్నారు. సభకు రెండు రోజులు ముందే గ్రామాల్లో చాటింపువేసి రైతులకు తెలిపినప్పటికీ సభకు రాకపోవడం బాధాకరమని అన్నారు. రైతులు తీసుకున్న రుణాలు చాలావరకు కట్టడంలేదని వాటిని రెన్యువల్ చేయడమో డబ్బులు కట్టడమో చెయ్యాలని తెలిపారు. అయినప్పుడే సంఘం ముందుకు సాగుతుందని, లేదంటే మనుగడ సాగడం కష్టంగా ఉంటుందని అన్నారు. కేవలం కొనుగోలు కేంద్రాలపై నే సిబ్బంది జీతభత్యాలు చెల్లిస్తున్నామని, ఇతర లాభాలు అంతంత మాత్రమే ఉన్నాయని తెలిపారు. సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు క్రమంతప్పకుండా కట్టి సంఘాన్ని బలోపేతం చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ నర్సారెడ్డి, డైరెక్టర్లు మహిపాల్, కల్లెడ గంగాధర్, కల్లెడ వసంత, సలవ్వ, కోలి గంగాధర్, చిన్న సాయిలు, కిషన్, రైతులు. సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రైతులు సింగిల్ విండో అభివృద్ధికి సహకరించి లాభాల బాటలో తీసుకువెళ్లేందుకు ముందుకు రావాలని విండో చైర్మన్ సామ బాపురెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొనసముందర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో సింగిల్ విండో చైర్మన్ సామ బాపురెడ్డి అధ్యక్షన మహాజన సభ నిర్వహించారు. ఈ మహాజన సభలో సింగిల్ విండో లావాదేవీలను సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్ రైతులకు చదివి వినిపించారు. అదేవిధంగా రైతుల కోరిక మేరకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని కోరుతూ సొసైటీ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. సొసైటీకి నూతనంగా కో ఆప్షన్ సభ్యునిగా భలే రావు నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం విండో చైర్మన్ సామా బాపురెడ్డి మాట్లాడుతూ...ప్రతి రైతు సొసైటీలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సొసైటీని అభివృద్ధి బాటలో తీసుకు వెళ్లేందుకు సహకరించాలని కోరారు. సొసైటీని అన్ని విధాలా ఆదుకుంటున్న మంత్రి ప్రశాంత్ రెడ్డికి సొసైటీ చైర్మన్ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ఆకుల రాజన్న, డైరెక్టర్లు బండి నారాయణ, బెజ్జరాపు ముత్త, నల్ల గంగాధర్, ఉప సర్పంచ్ పేరం లింబాద్రి, ఏఎంసీ డైరెక్టర్ సూర శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, జనార్ధన్, సామ ప్రతాప్ రెడ్డి, భూమారెడ్డి, విండో పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే ప్రజాపాలన

- కేటీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం
- కవిత లిక్కర్ స్కామ్ నుంచి కాపాడుకోవాలని ఈడి, ఢిల్లీ చుట్టూ టీఆర్ఎస్ ప్రభుత్వం చక్కర్లు
- నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

చంద్రబాబు నాయుడు, అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యాక పాలనను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని అంతటి ఘనత తెలుగుదేశం పార్టీదేనని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో దేగాం యాదాగౌడ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశయల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారని తెలిపారు. తెలుగువారి కీర్తిని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన గొప్ప పార్టీ, గొప్ప వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బానిస వ్యవస్థకు స్వస్తి పలికిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు అని, రెండు రూపాయల కిలో బియ్యం, మొట్టమొదటిగా 30 రూపాయల పెన్షన్లు అందించిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టీదే అని గుర్తు చేశారు. చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యాకా ప్రభుత్వాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. గ్రూప్1 స్థాయి పేపర్ లీకేజీలు జరిగితే మనకేం సంబంధం లేనట్టు మంత్రి కేటీఆర్ మాటలు వివాదాస్పదంగా మాట్లాడుతున్నారని అన్నారు. లక్షల మంది నిరుద్యోగా జీవితాలతో చెలగాటమాడు తున్నారని మండిపడ్డారు. నేడు రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుంది, కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కామ్ నుండి కాపాడుకోవడానికి ఈడి, ఢిల్లీ చుట్టూ టీరాస ప్రభుత్వం మొత్తం చెక్కర్లు కొడుతుందని మండిపడ్డారు. కార్యక్రమంలో జ్యోతి నారాయణ, వీర చారి, కల్లెడ గంగాధర్, దంతాల ఆనంద్, కొయ్యాడా నర్సింలు, సత్య నారాయణ, జావేద్, సాయిబాబా, అంబికా సత్యనారాయణ, లవంగా రాజు, ముదిరాజ్ శంకర్, నవతే నర్సయ్య, ఫిరోజ్, అశోక్, స్వామి, అశోక్, విఠల్, రవి, లక్ష్మాక్క కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-సదాశివనగర్

వజ్జేపల్లి తండాకు చెందిన హెూంగార్డు కిషన్ ప్రమాదంలో కాలు విరగడంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం ఆయనను అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఆస్పత్రిలో చేరిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సర్దార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు సంతోష్, నాయకులు మంగ్యానాయక్, చంద్రు, గంగారాం, మోహన్, లక్ష్మన్, భావుసింగ్, శంకర్ తదితరులున్నారు.

హసాకొత్తూర్‌లో బలగం సినిమా ప్రదర్శన

- భావోద్వేగాలకు గురైన ప్రజలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసాకొత్తూర్‌లో మంగళవారం రాత్రి సర్పంచ్ ఏనుగు పద్మా రాజేశ్వర్ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. స్థానిక విజేత యువజన కళా సంఘం వద్ద పెద్ద ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేసి మనుషుల జీవితాలను సాక్షాత్కరింపజేసిన బలగం సినిమాను ప్రదర్శించారు. హసాకొత్తూర్ ప్రజల కోసం సర్పంచ్ ఏనుగు పద్మారాజేశ్వర్ ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేసి సినిమాను చూపించారు. సుమారు 12వందల మంది గ్రామస్తులు సినిమాను చూసేందుకు తరలివచ్చారు. సినిమా చూస్తున్నంత సేపు మహిళలు, వృద్ధులు, మధ్య వయస్కులు కన్నీళ్ళు కారుస్తూ తమ తమ గతాలను, దూరమైన ఇంటి పెద్దలను, చిన్న చిన్న గొడవలతో విడిపోయి మాటాల్లేని బంధాలను, బంధువులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగాలకు లోనయ్యారు. ఉబికి వస్తున్న కన్నీళ్లను ఏమాత్రం ఆపుకోకుండా చుట్టూ ఉన్నావాళ్ళను మరిచి దుఖ: సాగరంలో మునిగిపోయారు. పురుషులు సైతం తమ ఇళ్లలో జరిగిన, జరుగుతున్న సంఘటనలను నెమరువేసుకుంటూ లోలోపల బాధను దిగమింగుకుంటూ కన్నవాళ్లను తలుచుకున్నారు. ఇంత మంచి సినిమాను తమ దగ్గరికి తీసుకు వచ్చి ప్రదర్శించిన సర్పంచ్ దంపతులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



సినిమాను చూస్తున్న గ్రామస్తులు

పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

- ఎంపీపీ రమేష్ నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తండాలో వేసే సీసీ రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేసే విధంగా చూడాలని ఇందల్ వాయి ఎంపీపీ బాధావత్ రమేష్ నాయక్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండలంలోని రూప్లా నాయక్ తండాలో 15 లక్షల రూపాయల నీదులతో నిర్మించనున్న సిసి రాహదరి నిర్మాణ పనులను ఎంపీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సీసీ రోడ్లకోసం నిధులను మంజూరు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి లలిత గణేష్, సదర్ నాయక్ రాజు నాయక్, కైలాష్, పరుశురాం నాయక్, మోతిలాల్, సర్దార్, పంచాయతీ కార్యదర్శి జాస్మిన్ తోపాటు తండా వాసులు పాల్గొన్నారు.

1నుండి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆదినాథ స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర అజ్ఞాత స్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ ఒకటినుండి ఏడు వరకు జరుగుతాయని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామస్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఓబిసిసెల్ ఆదేశాల మేరకు జిల్లా నగర ఓబిసెల్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఈకార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజ నరేంద్ర గౌడ్ నగర అధ్యక్షులు నాగరాజు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు వైశాక్షి సంతోష్, తెలంగాణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామ్మూర్తి గోపి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, నగర అధ్యక్షులు ప్రీతం, తెలంగాణ స్టేట్ ఎస్సీ సెల్ కన్వీనర్ సంఘం సాయిలు, ఎస్టీ సేల్ చైర్మన్ సుభాష్ యాదవ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు వినయ్, యువజన కాంగ్రెస్ మాజీ నగర అధ్యక్షులు ఆర్ఎస్ సాగర్, జిల్లా కాంగ్రెస్ డెలిగేట్ లవంగ ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు

వీడలేమంటు.. వీడుకోలంటు..



వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని యంచ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులకు ఆరవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఏడవ తరగతి విద్యార్థులకు ఆరవ తరగతి విద్యార్థులు ఒకరికి ఒకరు బహుమతులను ఇచ్చుకొని ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఏడవ తరగతి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌కు చైర్ ప్యాడ్ బహూకరించారు. సహజ సిద్ధంగా చేసిన పూల బొకేలు వీడ్కోలుకు అందాన్ని తెచ్చాయి. అనంతరం సామూహిక నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి పిల్లలు సామూహిక భోజనం చేశారు. విద్యార్థులు పాఠశాల యజమాన్యంపై చూపించిన ప్రేమ ఆప్యాయతలు అమోఘమని సర్పంచ్ కొట్టాల లహరి ప్రవీణ్ కుమార్ కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్, ఎస్ఎంసి చైర్మన్ తొగరి ప్రవీణ్, విజయ్, ఉపాధ్యాయులు నరసయ్య, సంతోష్, అపర్ణ, జ్యోతి, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

లంపి స్కిన్ వ్యాధి సోకిన దూడలకు టీకాలు



టీకాలు వేస్తున్న పశువైద్యులు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో లంపి స్కిన్ వ్యాధి సోకిన పశువులకు బుధవారం పశు వైద్యాధికారులు టీకాలను వేశారు. ఆరు నెలల క్రితం పశువులకు లంపి స్కిన్ వ్యాధి సోకడంతో పశువుల రక్త నమూనాలను సేకరించి హైదారాబాద్ ల్యాబోరేటరికి పశు వైద్యాధికారులు పంపించారు. వ్యాధి నిర్ధారణ కావడంతో దాదాపు 500 పశువులకు నివారణ టీకాలను వేసినట్టు పశు వైద్యాధికారి నరేందర్ తెలిపారు. మళ్లీ వ్యాధి లక్షణాలు ఉన్న దూడలకు రెండు రోజులపాటు వైద్య శిబిరం ఏర్పాటుచేసి టీకాలను ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ ద్యాగ సరీన్ మాట్లాడుతూ పశువులలో వ్యాధి లక్షణాలు కనిపించడంతో పశువైద్యాధికారులకు సమాచారం అందించామన్నారు. వెంటనే పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి టీకాలను ఇచ్చారన్నారు. కార్యక్రమంలో నవీపేట్ మండల పశు వైద్య అధికారులు రతన్, వెటర్నరీ అసిస్టెంట్ జోత్స్నా,సర్జన్ ఆపిస్, సబార్డినేట్ రమేష్, హుస్సేన్, గోపాలమిత్ర సహాయకులు కరోబార్ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

కేజిబివిలో సైబర్ నేరాలపై అవగాహన



కరపత్రాలు ఆవిష్కరివంచిన షీటీంబృందం, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు షీ టీమ్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ సభ్యులు ఎస్సై స్రవంతి, హరిత పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల అనుమతి లేకుండా వ్యక్తిగత చిరునామ, టెలిఫోన్ నెంబర్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి ఇవ్వవద్దని సూచించారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ నెట్ వర్కింగ్ వెబ్సైట్ వాడటం వల్ల అనేక మోసాలకు గురవుతున్నారని తెలిపారు. అనవసర విషయాలకు ప్రాధాన్యం ఇవ్వ కూడదని అన్నారు.. ఆపద సమయంలో షీటీమ్ నంబర్స్ 8712659795, 1930 లను సంప్రదించగలరని తెలియజేశారు. కార్య క్రమంలో ప్రత్యేక అధికారిణి ప్రగతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టేషనరీ పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పిప్రి గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ వస్తువులు రోటరీ ఎలెక్ట్ ప్రెసిడెంట్ పట్వారీ గోపికృష్ణ స్పాన్సర్‌గా వహించగా, ముఖ్య అతిథి రోటరీ డిస్ట్రిక్ట్ 3150 అసిస్టెంట్ గవర్నర్ విజయ సారథి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు . ఈ సందర్భంగా విజయసారథి మాట్లాడుతూ పట్టుదల, ఏకాగ్రతతో చదివి వందశాతం ఉత్తీర్ణతతో పదికి పది జీపీఏ సాధించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నరహరి మాట్లాడుతూ రోటరీ సేవలు నేటి సమాజానికి అవసరమని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు బండారిప్రసాద్, సెక్రెటరీ లక్ష్మీనారాయణ ట్రెజరర్ పట్వారి తులసి, మాజీ రోటరీ అధ్యక్షులు ప్రవీణ్ పవర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి అంగన్వాడి మూడవ కేంద్రంలో బుధవారం శ్రీమంతాలు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన్న, వెల్ బేబీ షో ,చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి ,టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ అధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధ్వర్యంలో రక్తదాన శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ఐ డిగ్రీ కళాశాల అధ్వర్యంలో ఆరో రోజు నిజామాబాద్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గంగాధర్, వాలంటీర్లు, గ్రామ ప్రజలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి, నిజామాబాదు బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. ప్రవీణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ గంగాధర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సింగం పల్లిలో ఎన్ఎస్ఎస్...

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం లో భాగంగా మండలంలోని సింగంపల్లి తండా, ఏలియా నాయక్ తండాలో ఐదవ రోజు టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి డబ్ల్యూ నిజామాబాద్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. సరిత యోగ ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు. ఈ ప్రత్యేక శిబిరాన్ని తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రవీందర్ రెడ్డి సందర్శించారు. సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి పర్యావరణహితంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్ రాథోడ్, ఎంపీటీసీ మీరాబాయి, ఎన్ఎస్ఎస్ మెంబర్ డి. మమతా రాణి, పంచాయతీ సెక్రటరీ హరీష పాల్గొన్నారు.

జ్యూట్‌బ్యాగ్‌లు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

సమాజ సేవకుడు శ్రీమాన్ కొట్టురు అశోక్ బుధవారం పట్టణ ప్రాంతం లోని పాత బస్టాండ్ దగ్గర మార్కెట్ లో జూట్ బ్యాగ్, జానప నార సంచులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి, మార్కెట్ కు వచ్చే ప్రజలకు ఉచితంగా జూట్ బ్యాగులు అందించారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా మానేసి పర్యావరణ హితమైన జీవనాన్ని అనుసరించాలో వివరించారు. ప్లాస్టిక్ బ్యాగులకు ప్లాస్టిక్ సంచులకు దూరంగా ఉంటామని ప్రజాలు చెప్పారని అన్నారు.

స్టడీ మెటీరియల్ వచ్చేదెన్నడో?

కోచింగ్ కొనసాగుతున్నా.. అందని మెటీరియల్

● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



తరగతులకు హాజరైన అభ్యర్థులు

ఉద్యోగాల నోటిఫికేషన్లు వెలువడినప్పటి నుంచి ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ముందస్తుగానే ఆయా స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా ఉచిత కోచింగ్ నిర్వహిస్తుంది. అయితే ఇంతవరకు బాగానే ఉన్నా.. కోచింగ్‌కు సంబంధించిన మెటీరియల్‌ను మాత్రం సకాలంలో అందించడం లేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేరయ్యే అభ్యర్థులకు అర్హత పరీక్ష ద్వారా ఎంపిక చేసి, అందులో మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఒక బ్యాచ్‌లో వంద మంది అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణకు ఎంపిక చేసి తరగతులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నగరంలోని గిరిరాజ్ కళాశాల వద్ద ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో శిక్షణనిస్తున్నారు. మూడు నెలల కాలవ్యవధిలో వంద మంది అభ్యర్థులకు ప్రత్యేక తరగతులను అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిర్వహిస్తున్నారు. పాలిటీ, జనరల్ స్టడీస్, ఎకనామీ, తెలంగాణ మూమెంట్, స్టేట్ ఫార్మేషన్ వంటి సబ్జెక్టులపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే ఎక్కువ మొత్తంలో అభ్యర్థులు పోటీ పరీక్షలకు పోటీపడుతున్నప్పటికీ శిక్షణ తరగతులకు మాత్రం తక్కువ మొత్తంలోనే అభ్యర్థులు హాజరవుతున్నారు. ఈ మధ్య కాలంలో వంద మంది అభ్యర్థుల నుంచి 60 శాతానికి పడిపోయింది. తరగతులకు హాజరైన అభ్యర్థులకు ప్రతినిత్యం రూ.75 చొప్పున మూడు నెలల కోర్సు పూర్తయిన తర్వాత స్టైపెండ్ ఇవ్వనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు వాటికి సంబంధించిన మెటీరియల్ పూర్తిస్థాయిలో అందలేదు. మెటీరియల్ ముందుగానే ఇస్తే అభ్యర్థులు ప్రత్యేక శ్రద్ధతో తరగతులకు వందశాతం హాజరయ్యే అవకాశం ఉంది. తరగతులు సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికీ మెటీరియల్ ముందస్తుగానే ఇచ్చేలా అధికారులు కృషి చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

జన చైతన్య యాత్ర బహిరంగ సభకు తరలిన సీపీఐ(ఎం)నాయకులు



జనచైతన్యయాత్ర సభకు నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

జన చైతన్య యాత్ర బహిరంగ సభకు పట్టణం నుంచి ఇంద్ర పార్క్ బయలుదేరిన సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. ఇందిరాపార్కు వద్ద జరిగే భారీ బహిరంగ సభలో సీపీఐ(ఎం) మాజీ అఖిలభారత కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్ హాజరవుతున్నారని అన్నారు. కార్పొరేట్ మోడీ విధానాలని వ్యతిరేకిస్తూ జాత నిర్వహించడం జరిగిందని అన్నారు. మోడీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జనచైతన్య యాత్ర చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, రవి, జవహర్ సింగ్, చిన్నయ్య, ఓంకార్, భగవాన్, విటల్, హైమత్ తదితరులు పాల్గొన్నారు.

అవధాని నితిన్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని కోమన్‌పల్లి హైస్కూల్‌లో తెలుగుపద్యం..నీతి శతకాల ఆవశ్యకత అనే అంశంపై ప్రసంగించి ఆశువుగా పద్య పఠనంతో పాటు వివిధ కవుల పద్యాలు పాడి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవధాని బానావత్ నితిన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు ఆనంద్, శ్రీనివాస్, చిన్నయ్య, సాయన్న, గోపాల్, గడ్డి చిన్నయ్య, రాజేందర్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పే స్కేల్ వర్తింపజేయడం పట్ల

సెర్ప్ ఉద్యోగుల హర్షం

● సీఎం, ఎమ్మెల్యే బాజిరెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



సీఎం, ఎమ్మెల్యే బాజిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

పే స్కేలు వర్తింప చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నట్టు సెర్ప్ ఎపిఎం యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జక్రాన్ పల్లి మండల కమ్యూనిటీ కోఆర్డినేటర్, జిల్లా కమ్యూనిటీ కోఆర్డినేటర్ల జిల్లా అధ్యక్షుడు రవి తెలిపారు పే స్కేల్ వర్తింపజేస్తూ ప్రభుత్వం జీవో ఇవ్వడం పట్ల సెర్ప్ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. సెర్ప్ ఉద్యోగస్తుల చిరకాల కల నెరవేరిందన్నారు. 2002 నుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి జీవో నెంబర్ 11 ప్రకారం పే స్కేల్ మంజూరు చేసినందుకు, క్రమబద్ధీకరించినందుకు సెర్ప్ ఉద్యోగులు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారని ఆయన అన్నారు. మంచి వేతనం అందించడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్‌కు సెర్ప్ ఉద్యోగులు రుణపడి ఉంటారని ఆయన అన్నారు. 2,150 జీతంతో ఉద్యోగంలో చేరిన వారికి సీఎం కేసీఆర్ చొరవతో 25వేల వరకు వస్తుందన్నారు. గత ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సెర్ప్ బతుకుల్లో వెలుగులు నింపాడని తెలిపారు. రాష్ట్రంలో 3974 మందికి లబ్ది చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ విజి గంగాధర్ గౌడ్ , జిల్లా యువ నాయకుడు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ . సెర్పు ఉద్యోగులు, ఐకేపీ మహిళా సంఘాల నాయకురాలు, మహిళలు తదితరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుర్తింపులేని ప్రైవేట్ పాఠశాల ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను మూసివేయాలి

ఆదేశాలు జారీచేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లాలోని ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు, ప్రభుత్వ గుర్తింపులేని వాటికి ప్రభుత్వ గుర్తింపు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయినప్పటికి కొన్ని ప్రైవేట్ పాఠశాలలవారు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల యాజమాన్యాల వారు ప్రభుత్వ అనుమతి లేకుండా ఆదేశాలను పాటించకుండా నడుపుచున్నారని పేర్కొన్నారు. చట్టపరంగా గుర్తింపులేని ప్రైవేట్ పాఠశాల ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు మూసివేయాలని మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జిల్లా విద్యాశాఖ అధికారి జారి చేశారు. మండల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

ఎస్సీ హాస్టల్‌ను పరిశీలించిన ఎంపీపీ



హాస్టల్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. హాస్టల్లోని రికార్డులను, పరిసరాలను, హాస్టల్ గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దశరథ్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యంతో విద్యార్థులకు మంచి భోజనాన్ని అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, కష్టపడి, ఇష్టంగా చదివి, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది అశోక్, బీఆర్ఎస్ నాయకులు శ్యామ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కృషితోనే

పంచాయతీలకు ఉత్తమ అవార్డులు



పలువురిని సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-వర్ని

కార్మికుల కృషితోనే పంచాయతీలకు ఉత్తమ అవార్డులు వచ్చినట్టు సర్పంచ్ సత్యనారాయణ అన్నారు. చందూర్ మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో జాతీయ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడంతో బుధవారం సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ కార్మికులకు, పలు శాఖల అధికారులకు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరి కృషితోనే గ్రామానికి ఉత్తమ అవార్డు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశ్విని సాయిలు, ఎంపీడీవో నీలావతి, ఎంపీఓ తారాచంద్, పంచాయతీ సెక్రెటరీ, ఏపీఎం పద్మ, ఆశావర్కర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను సర్పంచ్ జక్క మల్లుబాయి గంగాధర్ బుధవారం ప్రారంభించారు. ఎండ తీవ్రత నుంచి ప్రజల దాహార్తిని తీర్చేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్క మల్లుబాయి గంగాధర్. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పిప్పెర గణేష్, మిడ్ లెవల్ హెల్త్ కేర్ ప్రొవైడ్ ఆఫీసర్ సమైక్య, సెక్రటరీ రాజ్యలక్ష్మి, ఎ.ఎన్.ఎం విమల, ఆశ కార్యకర్తలు సునిత, మానస, కారోబార్ కిషోర్, యువజన సంఘం నాయకులు నరేష్ బద్రి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

మైనార్టీ కార్పొరేషన్‌కు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-లింగంపేట్

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మైనార్టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, వైస్ ఎంపీపీ విట్టల్‌రెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్, ఎల్లారెడ్డి గ్రామీణ బ్యాంకు మేనేజర్ నెంబర్ బాబు జానీ, మండల పరిషత్ సిబ్బంది మల్లేశం, గన్ను నాయక్ తదితరులు పాల్గొన్నారు.